క్లుప్తంగా

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



క్రీడా దుస్తులు, బూట్లు పంపిణీ చేస్తున్న పీడీ రాజశేఖరరావు

పొందూరు: రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన పిల్లలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వర్ధమాన క్రీడాకారులకు అదే పాఠశాలకు చెందిన వ్యాయామోపాధ్యాయుడు గురుగుబెల్లి రాజశేఖరరావు క్రీడా దుస్తులను, బూట్లు, హ్యాండ్‌బాల్స్‌ను శనివారం అందించారు. రూ.40 వేల సొంత నగదును వెచ్చించారు. వీటిని పాఠశాల హెచ్‌ఎం సుగ్గు కాసులబాబు, విద్యాకమిటీ చైర్మన్ గురుగుబెల్లి వరహానరసింహం అందజేశారు.

రూ.10 వేల ఆర్థికసాయం



కామేష్ తల్లికి చెక్కు అందజేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు

సారవకోట: మండలంలోని అలుదు గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు ఔదార్యం చాటుకున్నారు. శనివారం పోలాకి మండలం జోగంపేట గ్రామానికి చెందిన పుక్కళ్ల కామేష్‌కు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కామేష్‌కు రెండు కిడ్నీలు పాడైపోయాయి, అతని తల్లి కిడ్నీని అమర్చేందుకు వైద్య ఖర్చులు నిమిత్తం ఈ మొత్తాన్ని తమ సంస్థ ద్వారా ఆ గ్రామానికి వెళ్లి అందించినట్లు హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు తెలిపారు.

సచివాలయం సందర్శన



రికార్డులను పరిశీలిస్తున్న కరుణాకరరావు

పాతపట్నం: మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం-2ను మండల ప్రత్యేకాధికారి మంచు కరుణాకరరావు శనివారం సందర్శించారు. సిబ్బంది హాజరు, రికార్డులు పరిశీలించారు. ప్రభుత్వ పథకాల పొందుతున్న లబ్ధిదారుల వివరాలను సచివాలయంలో వేలాడదీయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయాల్లో స్పందన నిర్వహించి, ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. సిబ్బంది సమయానికి హాజరుకావాలని ఆదేశించారు. ఎంపీపీ దొర సావిత్రమ్మ, ఎంపీడీఓ పి.జయంత్ ప్రసాద్, వీఆర్వో పార్థసారధి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి



లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ

ఆమదాలవలస రూరల్: జగనన్న కాలనీల్లో ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులు గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీఓ ఎం.రేణుక తెలిపారు. మండలంలో మునగవలస పంచాయతీ సంతకొత్తవలసలో గల జగనన్న కాలనీని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలకు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. నిర్మాణాలు చేపట్టేవారికి ప్రభుత్వపరంగా ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లింపు జరిగేలా చర్యలు చేపడుతున్నామన్నారు. హౌసింగ్ ఏఈ రమేష్, ఎలక్ట్రికల్ రూరల్ ఏఈ బి.రవికుమార్, పంచాయతీరాజ్ ఏఈ జ్యోతి, ఏపీఎం పి.కూర్మారావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ చంద్రమౌళి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పాతపట్నం కోర్టు ఏజీపీగా సూర్యం



గేదెల సూర్యం

పాతపట్నం: స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీగా పాశిగంగుపేట గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది గేదెల సూర్యంను మరోసారి నియమించారు. ఈ మేరకు లీగల్ అండ్ లెజిస్లేటివ్ అఫైర్స్, జ్యూడీషియల్ సెక్రటరీ జి.సత్య ప్రభాకరరావు ఈ నెల 2న ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు తనకు ఆదేశాలు వచ్చాయని సూర్యం శనివారం తెలిపారు. గత మూడేళ్ల నుంచి ఏజీపీగా పనిచేస్తున్నాని, తనకు అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానన్నారు.

నేడు వంతెన నిర్మాణానికి శంకుస్థాపన

ఆమదాలవలస రూరల్: మండలంలోని తొగరాం గ్రామం సమీపంలో దూసి వద్ద ఇరిగేషన్ సాగునీటి కాలువపై వంతెన నిర్మాణానికి ఆదివారం ఉదయం 9 గంటలకు స్పీకర్ తమ్మినేని సీతారాం శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరుకావాలని కోరారు.



హిరమండలం: సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



సారవకోట: సంక్షేమ పథకాల బుక్‌లెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

- జగనన్న సీఎం కావడం ప్రజల అదృష్టం
- గడపగడపలోనూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు
- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి



బూర్జ: సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

బూర్జ: రాష్ట్రం వ్యాప్తంగా అణగారిన వర్గాల ప్రజానీకం ముఖాల్లో చిరు నవ్వులు చూడటమే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. బూర్జ పంచాయతీలోని చిన్నకురుంపేటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. అర్హతే ప్రామాణికంగా ప్రతీ పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా గ్రామ సచివాలయాలను స్థాపించారన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా, లేదా అని ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. ఈ మూడున్నరేళ్ల పాలనలో ప్రభుత్వం ఆయా కుటుంబాలకు చేకూర్చిన లబ్ధికి సంబంధించిన బుక్‌లెట్‌లను పంపిణీ చేశారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని, డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని స్పీకర్‌ను స్థానికులు కోరారు. జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు కర్నేన నాగేశ్వరరావు, స్థానిక సర్పంచ్ ఏగు అనురాధ, వైస్‌ఎంపీపీలు కరణం కృష్ణమూర్తి నాయుడు, బుడుమూరు సూర్యారావు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు బగాది నారాయణమూర్తి, మాజీ ఏఎంసీ చైర్మన్ గుమ్మడి రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకటరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పారదర్శకంగా ప్రభుత్వ పాలన

సారవకోట: పారదర్శకంగా ప్రభుత్వ పాలన జరుగుతుందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని వాండ్రాయి సచివాలయ పరిధిలోని కొమ్మసరియాపల్లి పంచాయతీ గల కొమ్ముసరియాపల్లి, పెద్దగుజ్జువాడ గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు గొర్లె ఢిల్లీరావు, రగుతు భానుమూర్తి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం శనివారం నిర్వహించారు. అర్హతే ప్రమాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కొమ్ముసరియాపల్లి గ్రామానికి చెందిన పోలాకి సుజాత రేషన్ కార్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సచివాలయ సిబ్బందిని ఎమ్మెల్యే వివరణ కోరగా.. ఆమె ఇటీవల ఇతర ప్రాంతాల నుంచి వచ్చారని, రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేశామన్నారు. పింఛన్ మంజూరు చేయాలని కాళిదాసు కోరగా.. ఆధార్ కార్డులో వయస్సు తక్కువగా ఉన్నందున పింఛన్ మంజూరు కావడం లేదని సచివాలయ సిబ్బంది తెలిపారు. జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి, వైస్ ఎంపీపీలు గుణుపురం రామారావు, ఎడ్ల అసిరయ్య, సర్పంచ్‌లు బాడాన కృష్ణారావు, గద్దిబోయిన గోవిందరావు, సాగిపల్లి దండాశి, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ కొండాల దేవేంద్ర, పార్టీ నాయకులు వరుదు వంశీకృష్ణ, వెలమల సింహాచలం, బొంగు కొండయ్య, పారశింగి లక్ష్మణరావు, కాళ్ల సింహాచలం, తహసీల్దార్ ప్రవల్లికాప్రియ, ఎంపీడీఓ విశ్వేశ్వరరావు, ఏపీఓ సత్యమూర్తి, ఏఓ వెంకటరావు, ఏపీఎం గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు

హిరమండలం: పేదల సంక్షేమమే ధ్యేంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. హిరమండలం సచివాలయం-3 పరిధిలోని సుభలయ, సుభలయ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో శనివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లతో కలసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ మూడున్నరేళ్ల పాలనలో ఒక్కో కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరిస్తూ ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్‌లెట్‌ను పంపిణీ చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్ మద్దతుగా నిలవాలని కోరారు. ఎంపీడీఓ బి.శైలజ, తహసీల్దార్ బి.మురళీమోహన్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మీసాల వెంకటరామకృష్ణ, హిరమండలం, ఎల్.ఎన్.పేట పీఏసీఎస్ అధ్యక్షులు ఏవీ సురేష్ కొల్ల కృష్ణారావు, హిరమండలం సర్పంచ్ డి.సుందరమ్మ, ఉప సర్పంచ్ వి.బాలరాజు, సర్పంచ్‌లు చిరంజీవులు, చిన్నయ్య, ఎందవ ప్రసాద్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక



పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

సారవకోట: మండలంలోని బెజ్జి గ్రామానికి చెందిన పది టీడీపీ కుటుంబాలకు చెందినవారు శనివారం నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ గ్రామానికి చెందిన పోలాకి చంద్రరావుతోపాటు మరో 9 కుటుంబాలవారు కొమ్ముసరియాపల్లి గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు వేసి ఎమ్మెల్యే ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షుడు గెల్లంకి వెంకటరావు, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, వైస్‌ఎంపీపీ ఎడ్ల అసిరయ్య, గొర్లె ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.

పెరటికోళ్ల పెంపకంతో అదనపు ఆదాయం

- ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పెరటికోళ్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: పెరటి కోళ్లతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పాతపట్నం-2 గ్రామ సచివాలయం వద్ద వైఎస్సార్ క్రాంతి పథకంలో భాగంగా మహిళలకు పెరటి కోళ్ల యూనిట్లను ఎమ్మెల్యే శనివారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి.. వారిని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. ఏపీఎం మనోరత్నం మాట్లాడుతూ మండలానికి 45 పెరటికోళ్ల యూనిట్లు మంజూరయ్యాయన్నారు. ఒక్కో యూనిట్ ధర రూ.4 వేల ఉంటుందని, ఒక్కో యూనిట్‌లో 11 కోళ్లు ఉంటాయన్నారు. ఎంపీపీ దొర సావిత్రమ్మ, మండల ప్రత్యేకాధికారి కరుణకరరావు, ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎం.తాతయ్య, పార్టీ నాయకులు, సచివాలయ, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయం చేయాలని వినతి



తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: మండల కేంద్రంలోని పైడికొండపై సర్వే నంబర్ 39, 42లో దళితులకు 2005లో ఇచ్చిన భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆక్రమించుకున్నారని, సంబంధిత భూమిని తమకు ఇప్పించాలని కోరుతూ స్పీకర్ తమ్మినేని సీతారాంను 12 మంది దళితులు కోరారు. ఈ మేరకు వినతిపత్రాన్ని శనివారం అందజేశారు. వెంటనే స్పందించిన స్పీకర్ దళితులతో మాట్లాడారు. ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. వెంటనే ఆ భూమిని వారికి అప్పగించాలని చెప్పారు. డ్రోన్ సహాయంతో కొండ మీద సర్వేచేయించి అప్పగిస్తానని తహసీల్దార్ తెలియజేశారు.

ఏకసభ్య కమిషన్‌ను కలిసిన గిరిజన నాయకులు



కమిషన్ సభ్యులను కలిసిన గిరిజన ఐక్యవేదిక సభ్యులు

సారవకోట: బెంతొరియాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు జిల్లాలో పర్యటిస్తున్న ఏకసభ్య కమిషన్ సభ్యుడు ఐ.శామ్యూల్ ఆనంద్ కుమార్‌ను మండల గిరిజన నాయకులు శుక్రవారం రాత్రి కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. రాష్ట్రంలో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందిన బెంతొరియా, బోయ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని కోరారు. శ్రీకాకుళం జిల్లాలో బెంతొరియా కులస్తులు లేరని, ఈ జిల్లాలో ఒడ్డి, ఒరియా కులస్తులు మాత్రమే ఉన్నారని పలువురు ఆర్డీఓలు, తహసీల్దార్‌లు గతంలో ప్రభుత్వాలకు నివేదికలు పంపించారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. కమిషన్ సభ్యులను కలిసిన వారిలో గిరిజన ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి చౌదరి లక్ష్మీనారాయణ, జన్ని రామారావు తదితరులున్నారు.

కేజీబీవీ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ అవసరం



రికార్డులు పరిశీలిస్తున్న ఏపీఓ నలినీకాంత్

జలుమూరు: కేజీబీవీల నిర్వహణపై ఆయా ప్రత్యేక అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని సర్వశిక్ష అభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి ఎస్.నలినీకాంత్ అన్నారు. శనివారం జలుమూరు కేజీబీవీని తనిఖీ నిర్వహించి సిబ్బంది, విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సౌకర్యాలు ఎలా ఉన్నాయి, విద్యార్థులు ఎలా చదువుతున్నారని సిబ్బందిని ప్రశ్నించారు. పది, ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ఫలితాల సాధనకు తీసుకోవాల్సిన మెలకువలు వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల రిజిస్టర్లను పరిశీలించారు. ఎస్.ఓ శారద, సిబ్బంది ఉన్నారు.

ఆక్రమణల తొలగింపు



ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

బూర్జ: మండలంలోని గుత్తావల్లి నుంచి జీకే వలస ప్రధాన రహదారికి ఆనుకుని నాగావళి నది ఒడ్డున ఉన్న ఆక్రమణలను రెవెన్యూ, పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం తొలగించారు. గ్రామానికి చెందిన వ్యక్తి కలెక్టర్ స్పందనలో ఫిర్యాదు చేయడంతో జేసీ ఆదేశాల మేరకు 20 ఇళ్లు, దుకాణం తొలగించారు. కోర్టులో స్టే ఉండటంతో రెండు ఇళ్లను మినహాయించారు. తహసీల్దార్ ఎస్.రమణారావు, ఎస్‌ఐ బి.అశోక్‌బాబు, రెవెన్యూ, పోలీస్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

కొత్తూరు: పంచాయతీ కార్యదర్శులు, గ్రామ వలంటీర్లు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీఓ ఎం.లావణ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పంచాయతీల అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశాన్ని ఎంపీపీ సవర సావిత్రి అధ్యక్షతన నిర్వహించారు. ప్రభుత్వం అప్పగిస్తున్న పలు ఆయుష్మాన్ భారత్, రేషన్ కార్డుల ఈకేవైసీతోపాటు పలు రకాల సర్వేలు గ్రామ వలంటీర్లతో పంచాయతీ కార్యదర్శులు చేయించాలన్నారు. సచివాలయానికి పలు సేవల కోసం వస్తున్న ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఎంపీపీ, వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు మాట్లాడుతూ మండల పరిషత్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఏఓ చిన్నమ్ముడు, వైఎస్సార్‌సీపీ నాయకులు సవర రమేష్, అడపాక శంకరావు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఎల్.ఎన్.పేట: పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం: పేదల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో వైఎస్సార్ పెన్షన్ వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతనంగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. మండలంలో 6,106 పింఛన్ లబ్ధిదారులుండగా.. కొత్తగా 114 మందికి పింఛన్లు మంజూరయ్యాయన్నారు. ఎంపీడీఓ బొడ్డేపల్లి శైలజ, తహసీల్దార్ బి.మురళీమోహన్, ఎంఈఓ కె.రాంబాబు, వైఎస్సార్‌సీపీ నాయకుడు మీసాల వెంకట రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, హిరమండలం సర్పంచ్ డి.సుందరమ్మ, ఉప సర్పంచ్ వి.బాలరాజు, సర్పంచ్‌లు చిరంజీవులు, చిన్నయ్య, ఎందవ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు..

ఎల్.ఎన్.పేట: మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో కొత్తగా మంజూరైన వైఎస్సార్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే రెడ్డి శాంతి శనివారం పంపిణీ చేశారు. బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, జెడ్పీటీసీ కిలారి త్రినాథులు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, తహసీల్దార్ బి.ఎస్.ఎస్.సత్యనారాయణ, ఎంపీడీఓ ఆర్.కాశీప్రసాద్, మాజీ ఎంపీపీ శిమ్మ సాంబశివరావు, సర్పంచ్‌లు ముగడ దివాకర్, గాది కోటేశ్వరావు, పిల్లా నర్సునాయుడు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దళారుల మాటలు నమ్మొద్దు



మాట్లాడుతున్న సూర్యనారాయణ, తిరుపతిరావు

కొత్తూరు: ధాన్యం కొనుగోలులో కొంతమంది దళారీలు తప్పుడు ప్రచారం చేసి.. తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నారన్నారని వారి మాటలను రైతులు నమ్మొద్దని కొత్తూరు పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, వ్యవసాయ జిల్లా సలహా కమిటీ సభ్యుడు లోతుగెడ్డ తిరుపతిరావు అన్నారు. కొత్తూరులో శనివారం విలేకరులతో మాట్లాడారు. ఆర్‌బీకేల ద్వారా ఈ ఏడాది రైతుల నుంచి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిందని, మద్దతు ధర, గొనెలు, రవాణా, కలాసీల చార్జీలు నేరుగా రైతుల ఖాతాలకు ప్రభుత్వం జమ చేస్తోందన్నారు. ఇటీవల కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల ఖాతాలకు ప్రభుత్వం ఐదు రోజుల క్రితమే డబ్బులు జమ చేసిందన్నారు. ధాన్యం ఒకేసారి మిల్లులకు తీసుకువెళ్లడంతో కొద్దిపాటి ఇబ్బందులు వచ్చినప్పటికీ.. వాటిని అధికారులు పరిష్కరించారన్నారు. ఆర్‌కేబీల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రభుత్వం 21 రోజుల్లోనే డబ్బులు జమ చేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలపై కొంతమంది టీడీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కామక త్రినాథరావు, గండివలస ఆనందరావు ఉన్నారు.

గిరిజన సంప్రదాయాలపై అధ్యయనం



నెయ్యిగుర్రం నృత్యాన్ని పరిశీలిస్తున్న ఐటీడీఏ సిబ్బంది

సారవకోట: మండలంలోని చిన్నగుజ్జువాడ పంచాయతీ పురుషోత్తుకర్ర గిరిజన గ్రామంలో శనివారం గిరిజన సంప్రదాయాలపై ఐటీడీఏ సిబ్బంది అధ్యయనం చేశారు. ముఖ్యంగా మండలంలోని కాపు సవర జాతికి చెందిన గిరిజనుల నృత్యమైన నెయ్యిగుర్రంపై అధ్యాయనం చేసి ఉన్నతాధికారులకు నివేదిక అందించనున్నట్లు ఐటీడీఏ ట్రైబల్ క్యూరేటర్ బి.సుశీల తెలిపారు. చెంచుల నృత్యం, ఇతర ఆచార, వ్యవహారాలపై అధ్యయనం చేస్తున్నామని, వారి ఆచార వ్యవహారాలు ఎంతవరకు కొనసాగుతున్నాయో పరిశీలించి ఐటీడీఏ పీఓ ద్వారా కేంద్ర ప్రభుత్వంకు నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు. మ్యూజియం వస్తువుల సేకరణాధికారి పీడీ నాయుడు, గిరిజన ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దివ్వల లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షుడు కె.బొడెన్న, సభ్యులు తవిటయ్య, నరసయ్య తదితరులున్నారు.

సంక్షిప్తంగా..

విద్యార్థులందరికీ అవకాశం కల్పించాలి

ఎల్.ఎన్.పేట: నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో చేరేందుకు నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షలో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ అవకాశం కల్పించాలని మండలంలోని బొర్రంపేట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు సింహాచలంతోపాటు ఆదే గ్రామానికి చెందిన పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ఈ మేరకు వెన్నెలవలస నవోదయ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావుకు శనివారం వినతిపత్రం అందజేశారు. 2011 జనవరి 1వ తేదీ నుంచి 2013 ఏప్రిల్ 30వ తేదీ మధ్యన జన్మించిన విద్యార్థులే అర్హులని ప్రకటించారని, దీంతో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న అనేక మంది విద్యార్థులు పరీక్షకు దరఖాస్తు చేసుకునే అర్హతను కోల్పోతున్నారని వివరించారు. ఈ సమస్యను పైఅధికారుల దృష్టికి తీసుకెళ్తానని ప్రిన్సిపాల్ తెలిపారు.

ఉపాధ్యాయులకు సత్కారం

నరసన్నపేట: మహిళల విద్యకోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప విద్యావేత్త సావిత్రీబాయి పూలే అని యూటీఎఫ్ జిల్లా కోశాధికారి బమ్మిడి శ్రీరామమూర్తి అన్నారు. మండలం నడగాం ప్రాథమిక పాఠశాలలో మండల స్థాయి మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే జీవిత విశేషాలపై ప్రత్యేక చర్చ కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు ఆర్ దమయంతి, జి.రాజేశ్వరి, ఎం.మాధురి, పి.రమాదేవి, ఎం.కాత్యాయిని, కె.కామేశ్వరిలను సత్కరించారు. బిమ్మిడి శ్రీరామమూర్తి, యూటీఎఫ్ మండల శాఖ ప్రతినిధులు సీహెచ్ వెంకటరమణ, భూషనరావు, కె.ఆదినారాయణ పాల్గొన్నారు.

రహదారి పనుల పరిశీలన

నరసన్నపేట: మండలంలోని కామేశ్వరిపేట రహదారి పనులను ఆర్‌అండ్‌బీ జేఈ రాజశేఖర్ శనివారం పరిశీలించారు. ఒకటి, రెండు రోజుల్లో పనులు పూర్తవుతాయన్నారు. ఈ రోడ్డు శిథిలం కావడంతో స్పెషల్ రిపేర్ గ్రాంట్ కింద ప్రభుత్వం రూ.రెండు కోట్లు మంజూరు చేసిందన్నారు. కొల్లవానిపేట నుంచి కామేశ్వరిపేట వరకు బీటీ రోడ్డు నిర్మాణం కావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ కృషితో పనులు చురుగ్గా జరిగాయని గ్రామస్తులు వకముళ్ల చక్రధర్, జోగినాయుడు అన్నారు.

నిర్మాణాలు వేగవంతం చేయాలి

సరుబుజ్జిలి: చెత్త సంపద కేంద్రాల నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని ఈఓపీఆర్డీ ఆనందరావు తెలిపారు. శనివారం షళంత్రి, డకరవలస పంచాయతీలను సందర్శించారు. గ్రీన్ అంబాసిడర్ల ద్వారా చెత్తను కేంద్రాలకు తరలించేలా ఏర్పాట్లు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. పంచాయతీ కార్యదర్శులు దివ్య, లక్ష్మి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం

కొత్తూరు: సైబర్ నేరాలపై ప్రజలు, ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ ఎం.బాలకృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్ జె.శంకరరావులు అన్నారు. కొత్తూరులో శనివారం విలేకరులతో మాట్లాడారు. ఇటీవల కాలంలో లోన్ యాప్‌లతోపాటు, లోను ఇస్తామంటూ ఫోన్లకు వచ్చే మెసేజ్‌లు, లింకులను ఓపెన్ చేయొద్దన్నారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామంటూ ఓటీపీ, ఆధార్, ఏటీఎం పీవీవీ నంబర్, బ్యాంకు ఖాతా నంబర్లు అడిగిన వారికి చెప్పొద్దన్నారు.

సరుబుజ్జిలి: బ్యాంకుల్లో ఆర్థికలావాదేవీలు చేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలని సీఎఫ్ఎల్ మోటివేటర్ సి.హెచ్.వెంకటేష్ (చిన్ను) తెలిపారు. మండలంలోని పెద్దపాలెం గ్రామంలో యూనియన్ బ్యాంకు సౌజన్యంతో, ఎస్ఎస్‌టీ వారి ఆధ్వర్యంలో ఉపాధి వేతనదారులకు ఆర్థిక అక్షరాస్యతపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ రాజారావు, వలంటీర్ మురళి, సీఎఫ్ఎల్ సిబ్బంది రామారావు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమణ



కూరగాయల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన దుకాణం

ఆమదాలవలస: పట్టణంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన కూరగాయల మార్కెట్ భవనం ఎదురుగా శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైంది. ప్రధాన రహదారి పక్కనే దుకాణం ఏర్పాటు చేశారు. ఈ స్థలం విలువ సుమారు రూ.5 లక్షల వరకు ఉంటుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ విషయమై పట్టణ ప్లానింగ్ సూపర్‌వైజర్ సత్యనారాయణను వివరణ కోరగా.. తాను పలాస మున్సిపాలిటీలో ఇన్‌ఛార్జిగా వారానికి మూడు రోజులు పనిచేస్తున్నానని, ఆమదాలవలసలో మిగతా రోజులు ఉంటున్నానన్నారు. ఆక్రమణ తన దృష్టికి రాలేదన్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలి

మెళియాపుట్టి: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలని పెద్దపద్మాపురం, సర్పంచ్ మాలతి జయలక్ష్మి, ఎంపీటీసీ ఉర్లాన హంసమ్మ అన్నారు. శనివారం మండలంలోని పెద్దపద్మాపురంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రభుత్వం అన్నివిధాలా సహాయసహకారాలు అందిస్తుందన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనుల ప్రణాళిక గూర్చి చర్చించారు. కార్యదర్శి అప్పారావు, ఉర్లాన రుషి, తేజారావు, శ్రీధర్ పాల్గొన్నారు.

వివేకానందుని కీర్తి విశ్వవ్యాప్తం

సరుబుజ్జిలి: విశ్వవ్యాప్తంగా ఖ్యాతి గడించిన మహాపురుషుడు స్వామి వివేకానందుడని మండల వైస్ ఎంపీపీ జి.వి.శివానందమూర్తి కొనియాడారు. జాతీయ యువజనోత్సవాల్లో భాగంగా శనివారం సింధువాడ సచివాలయంలో శారదా రామకృష్ణ సేవా సమితి సారధ్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వివేకానందుని చిత్రపటానికి అంజలి ఘటించారు. సమితి అధ్యక్షుడు మందపల్లి రామకృష్ణారావు, పంచాయతీ కార్యదర్శులు బాలకృష్ణ, రాజేశ్వరి, సచివాలయం సిబ్బంది ధర్మారావు, అలేఖ్య, బాబూరావు పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయాలి

సరుబుజ్జిలి: సచివాలయం సిబ్బంది విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేయాలని ఎంపీడీఓ పీవీ మురళీమోహన్‌కుమార్ తెలిపారు. మండలంలోని పురుషోత్తపురం సచివాలయాన్ని శనివారం సందర్శించారు. రికార్డులు, సిబ్బంది హాజరు పరిశీలించారు. పీఎంజేఏవై, సీఆర్ యాప్‌ల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లే సమయంలో మూమెంట్ రిజిస్టర్‌లో పేర్లు నమోదు చేయాలని సూచించారు.